"బాలు" మంచి నాణ్యత గల దుస్తులు
"రెయిన్ బో" "RAINBOW" అని మీ వాడిన నిలకడగల దుస్తులకై
అనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by -
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St. Bombay-9

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 215

టెక్స్‌మో కాటన్ మిల్లు లిమిటెడ్
Phone 234
Grams Texmo(e)
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్. విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 9-11-1965 THE ANDHRA PATRIKA MORNING ** 4 పుటలు : 8 పైసలు

కృష్ణాడెల్టాలో రెండవపంట : 1½ లక్షల ఎకరాలకు తుంగభద్ర నీరు

ఢిల్లీలో ముఖ్యమంత్రుల ఒప్పందం: కె. ఎల్. రావు కృషి సఫలం

ప్రత్యామ్నాయంగా ఆంధ్రనుంచి మైసూరుకు 25 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా

న్యూఢిల్లీ, నవంబరు 8:

లక్షనుంచి లక్షన్నర ఎకరాల సాగుకు అవసరమైన తుంగభద్ర జలాలను ఆంధ్రప్రదేశ్‌కు యివ్వటానికి, మైసూరు ప్రభుత్వం సమ్మతించింది.

ప్రత్యామ్నాయంగా 1966 లో జేసవి కాలంలో మైసూరుకు 25 మెగావాట్ల విద్యుత్తును సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది.

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అధ్వర్యాన జరిగిన సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది.

కనీసం లక్ష ఎకరాలకు జలాలు సరఫరా అవుతాయి. జలాల సరఫరాలు గరిష్ఠ పరిమితి లక్షన్నర ఎకరాలు.

ప్రస్తుతం యిక్కడ ఉన్న ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు మహావేత్తమైన తుంగభద్ర జలాల సరఫరాపై ఒప్పందానికి వచ్చారు. ఈ సమావేశం కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె.ఎల్ రావు అధ్వర్యాన జరిగింది.

రెండు విద్యుత్ కేంద్రాలను మూసివేయడం వలన 1966 లో వేసవి మాసాలలో మైసూరుకు విద్యుత్తు కొరత ఏర్పడుతుంది గనుక, ఆ మాసాలలో 25 మెగావాట్లు మేరకు విద్యుత్తును సరఫరా చేయటానికి ఆంధ్ర ప్రదేశ్ అంగీకరించింది.

తుంగభద్ర జలాలను విడుదల చేయటం వలన రాబోవేకాలంలో ఆంధ్రలో రెండవ పంట వేయ వీలవుతుంది.

మైసూరు రాష్ట్రంలో అదనంగా మూడున్నర లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల సదుపాయం కల్పించవలసి ఉన్నందున గతంలోవలె ఈ ఏడు ఆంధ్రప్రదేశ్‌కు తుంగభద్రయొక్క నీటిని సరఫరా చేయడం సాధ్యం కాదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ గతనెల 18 వ తేదీన ఆంధ్ర శాసనసభలో చెప్పారు.

మామూలు ప్రకారం మామూలు పరిస్థితులపైన నీటిని సరఫరాచేసే ఏర్పాటును కేంద్రప్రభుత్వం చేయనందినే, ఆంధ్ర ప్రభుత్వం అప్పుడంతా జలాలను లక్షం ఎకరాలలో సగటు పండించుకోవలసి తెలిపింది. ఈ జలాలు లక్షలలోను రెండులక్షల ఎకరాలకు నాగార్జునసాగర్‌నీరు వస్తుందని, తక్కిన రెండు లక్షం ఎకరాలకు తుంగభద్రనుంచి కావాలని రాష్ట్రప్రభుత్వం తెలియజేసింది.

ఈ విషయాన్ని గురించి శ్రీ సుబ్రహ్మణ్యంతో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చించారు. ప్రధానితో కూడా ఈ విషయాన్ని చర్చించగా, దీనిని పరిష్కరించమని అడుగు శ్రీ సుబ్రహ్మణ్యంను కోరారు. అప్పటికి 30 వ తారీఖు, మైసూరు ముఖ్యమంత్రులు, శ్రీ సుబ్రహ్మణ్యం మైసూరులో సమావేశం జరిపారు. తుంగభద్రలో గల నీటి పరిమాణాన్ని తేల్చవలసిందని ఆంధ్ర, మైసూరు యింజనీర్లను కోరారు. ఈ సమస్య ఈనెల 21 వ తేదీలోగా పరిష్కారం కావలసిన శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

మైసూరు రాష్ట్రంలో కనీసం 1½ లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల సదుపాయం కల్పించవలసి ఉన్నందున గతంలోవలె ఈ ఏడు ఆంధ్రప్రదేశ్‌కు తుంగభద్రయొక్క నీటిని సరఫరా చేయడం సాధ్యం కాదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ గతనెల 18 వ తేదీన ఆంధ్ర శాసనసభలో చెప్పారు.

మామూలు ప్రకారం మామూలు పరిస్థితులపైన నీటిని సరఫరాచేసే ఏర్పాటును కేంద్రప్రభుత్వం చేయనందినే, ఆంధ్ర ప్రభుత్వం అప్పుడంతా జలాలను లక్షం ఎకరాలలో సగటు పండించుకోవలసి తెలిపింది. ఈ జలాలు లక్షలలోను రెండులక్షల ఎకరాలకు నాగార్జునసాగర్‌నీరు వస్తుందని, తక్కిన రెండు లక్షం ఎకరాలకు తుంగభద్రనుంచి కావాలని రాష్ట్రప్రభుత్వం తెలియజేసింది.

ఈ విషయాన్ని గురించి శ్రీ సుబ్రహ్మణ్యంతో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చించారు. ప్రధానితో కూడా ఈ విషయాన్ని చర్చించగా, దీనిని పరిష్కరించమని అడుగు శ్రీ సుబ్రహ్మణ్యంను కోరారు. అప్పటికి 30 వ తారీఖు, మైసూరు ముఖ్యమంత్రులు, శ్రీ సుబ్రహ్మణ్యం మైసూరులో సమావేశం జరిపారు. తుంగభద్రలో గల నీటి పరిమాణాన్ని తేల్చవలసిందని ఆంధ్ర, మైసూరు యింజనీర్లను కోరారు. ఈ సమస్య ఈనెల 21 వ తేదీలోగా పరిష్కారం కావలసిన శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

హంగేరి వాణిజ్య ప్రతినిధివర్గ సభ్యులు ఈ నెల 4 వ తేదీన న్యూఢిల్లీకి వచ్చినప్పుడు [illegible] వాణిజ్య శాఖామంత్రి శ్రీ మహాభాయిషా (ఎడమ నుంచి మూడవవారు) స్వాగతమిచ్చారు. ఎడమ నుండి మొదటివారు హంగేరి వాణిజ్య ప్రతినిధివర్గం నాయకురాలు, హంగేరి అనుమతి శాఖామంత్రి మదాం లోజో సెప్ నాగి.

భారత్‌కు అమెరికా గోధుమల సరఫరా

దీర్ఘకాలిక ఒప్పందం రుదిరే సూచన: లోక్‌సభలో సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 8:

పి. ఎల్ 480 క్రింద అమెరికా నుంచి గోధుమలను దిగుమతి చేసుకోవడానికి దీర్ఘకాల ఒప్పందం ఒకటి "జేసరతుగా" వీలయినంత త్వరలో కుదరగలదని తాను ఆశిస్తున్నానని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

దీర్ఘకాలిక ప్రాతి పదికపై పి. ఎల్. 480 క్రింద గోధుమలు దిగుమతి కాని పక్షంలో మనం కొంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుందనీ, కొన్ని త్యాగాలను కూడా చేయవలసి వస్తుందనీ ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో దేశ ప్రజలందరూ ఎలాంటి త్యాగం చేయడానికయినా సిద్ధంగా ఉన్నారన్న విశ్వాసం తనకు కలదని ఆయన చెప్పారు.

శ్రీ పి. డి. మణి ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, మన వ్యవసాయ విధానాలను పునః పరిశీలించాలని అమెరికా కోరడం, మన వ్యవహారాలలో "జోక్యం కల్పించుకోవడం" కాదని తాను భావిస్తున్నానన్నారు.

ప్రస్తుత సంవత్సరానికి దీర్ఘకాలిక ఒప్పందాన్ని కుదుర్చుకోవడం సాధ్యమవుతుందా లేదా అనే విషయం గురించి అమెరికాలో ప్రస్తావించినప్పుడు, భారతదేశం లాభదాయకమైన వ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని రూపొందించుకోనాలని అమెరికన్ అధికారులు సూచించారని ఆయన చెప్పారు.

"అధికోత్పత్తి సాధన కార్యక్రమం స్వరూపాన్ని మనం వారి ముందుంచాలి. అప్పుడు మన అధికోత్పత్తి సాధనకు నిర్దిష్టమైన పథకం ఏదయినా కలిగివున్నామన్న నమ్మకం వారికి కలుగవచ్చును. మనం ఇందుకు సంబంధించిన సమాచారాన్ని పంపించాము. కాని దీర్ఘకాలిక ఒప్పందానికి ఇంతవరకు ఏర్పాట్లు జరుగలేదు. స్వల్ప కాలిక ఒప్పందం ఏర్పాట్లు మాత్రం జరుగుతున్నాయి." అని ఆయన తెలియజేశారు.

"పి. ఎల్. 480 గోధుమలపై ఆధారపడడాన్ని భారతదేశం వీలయినంత త్వరలో వదలించుకోవాలి. అందుచేత అమెరికా అతి ప్రాధాన్యం మన ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంది." అని ఆయన అన్నారు.

మనం కొంత భూభాగాన్ని పాకిస్తాన్‌కు యిచ్చేటట్లు మనలను ఒత్తిడి చేయడానికి పి. ఎల్. 480 ఒప్పందాన్ని అమెరికా సాధనంగా వినియోగిస్తున్నదన్న శ్రీ అర్జున్ అరోరా వ్యాఖ్యను ఆయన ఖండించారు.

శ్రీ రామారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "ఇందుకు సంబంధించిన వారితో చేసిన చర్చలను బట్టి పి. ఎల్. 480 క్రింద అమెరికాతో త్వరలోనే దీర్ఘకాలిక ఒప్పందం సాధ్యం కావచ్చునని అభిప్రాయం కలిగింది" అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఒక అమెరికన్ సంస్థ రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించడానికి చేసిన ప్రతిపాదనను భారత్ నిరాకరించినందువల్లనే అమెరికా దొంగమార్గంద్వారా వాదాన్ని ఆహార మంత్రి తిరస్కరించారు.

"ఈ సందర్భంలో అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనకు అతిగా భాష్యం చెప్పుకోరాదు. ఎరువుల ఆహారోత్పత్తికి ముఖ్యమే. కనుక అమెరికన్ సంస్థ ప్రతిపాదన ఆమోదించి తద్వారా ఎరువుల ఉత్పత్తిని అధికం చేయడానికి ఏదైనా చర్యలు తీసుకొన్నామో అని అమెరికా రెచ్చగొడానికి ప్రయత్నిస్తున్నది. మనం కూడా దేశంలో ఎరువుల ఉత్పత్తిని పెంచుకోవాలనే అనుకుంటున్నాం' అని సుబ్రహ్మణ్యం వివరించారు.

రక్షణనిధి సేకరణలో బియ్యపుగింజ పాత్ర

జాంజగర్, నవంబర్ 8 : భారతీయ రక్షణనిధికి ఒక బియ్యపుగింజ 81 రూపాయలను సంపాయించిపెట్టింది.

ప్రధాని శ్రీ శాస్త్రి ప్రవచించిన నినాదం 'జై జవాన్ జై కిసాన్' లోని గింజమీద రాహిల్ అనే స్థానిక చిత్రకారుడు చెక్కాడు. ఆ గింజ వేలం వేయగా 81 రూపాయలకు అమ్ముడుపోయింది.

కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు

67 వరకు జరగకపోవచ్చు

న్యూఢిల్లీ, నవంబరు 8 : కాంగ్రెస్‌వంటి సంస్థ ఎన్నికలు 1967 లో సాధారణ ఎన్నికలు జరిగే వర్షంతం జరగకపోవచ్చు.

సంస్థ ఎన్నికలను విరివధికంగా వాయిదా వేయాలని నిన్న కాంగ్రెస్ కార్యవర్గం నిశ్చయించినప్పటికీ, సాధారణ ఎన్నికలకు ముందు సంస్థ ఎన్నికలు జరపడం సాధ్యంకాదనీ, పైగా యిది వివేకమైనదని కూడా రాబోయే కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంలోనివారు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

పారరక్షణలో తీవ్రతర శిక్షణ

నిర్వాసితుల పునరావాసానికి నందా అధ్యక్షతన ఉపసంఘం: రాష్ట్ర ముఖ్యమంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 8 :

జాతీయ పారరక్షణ దళంలో ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసి, శత్రు ఆక్రమణ ప్రవేశకులను, విధ్వంసక చర్యలు జరిపే వారిని, పారాట్రూపర్లను ఎదుర్కొనేందుకు వారికి తీవ్రంగా శిక్షణ నివ్వాలని, నేడు జరిగిన సమావేశంలో, రాష్ట్ర ముఖ్యమంత్రులు స్థూలంగా ఒక అభిప్రాయానికి వచ్చారు.

ప్రస్తుతం వారిమంతగానే పారరక్షణ ఏర్పాట్లు ఉన్నవనీ, అయితే శత్రుదాడులకు గురికాగల ప్రాంతాలలో వాటిని మరింత సమర్థం చేయవలసి వున్నదని వారు అభిప్రాయపడ్డారు.

సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలందరినీ, ముఖ్యులను చేయవలసిన ఉద్యోగాన్ని సమావేశం ఆమోదించలేదు. అయితే, ఈ ప్రాంతాలలో హెచ్చుగా నుండు అవసరమైనంత సంఖ్యలో చేర్చుకోవాలనీ, అయితే ఇది యోగంలో వారికి అవసరమైన శిక్షణ నివ్వాలనీ సమావేశం భావించింది. అంతేగాక, వారికి ఆయుధాలు, మందుగుండుసామగ్రి, సన్నాయి చేసి, దుష్ప్రకటనలను సమర్థంగా ఎదుర్కొనేందుకు వారిని సన్నద్ధంగా వుంచాలని కూడా సమావేశం భావించింది.

కేంద్ర పురరావాసశాఖామంత్రి శ్రీ మహావీర్‌త్యాగి మాచనూపై, పరిహారాలలోని నిర్వాసితులను పునరావాసం కల్పించడంపై ఒక ఉమ్మడి సూత్రం రూపొందించేందుకు రాజస్థాన్, పంజాబ్, జమ్మూ, కశ్మీర్‌ల ముఖ్యమంత్రులతో దేశీయాంగమంత్రి శ్రీ నందా అధ్యక్షతన ఒక ఉపసంఘాన్ని సమావేశం నియమించింది.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, నవంబర్ 8

స్పాట్ ధర 27.35

ముగింపు ధర

టి. టి. కె. తో ముఖ్యమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 8: వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు నేడు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకుని, అధికోత్పత్తి ఆహారోత్పత్తి కార్యక్రమం అమలు రాష్ట్రాలకు అవసరమైన ఆర్థిక సహాయం గురించి తొంభయిమంది చర్చలు జరిపారు.

ఇతోధికంగా ఎరువులు కావాలనీ, డీజెల్ పంపుసెట్లు, గొట్టపు బావుల త్రవ్వకానికి అవసరమైన డ్రిల్లింగ్ రిగ్‌లు, ట్రాక్టర్లు మొదలైనవి కావాలని ముఖ్యమంత్రులు కోరారు కొయ్యబ్బారి.

పరిమాణం పరిస్థితి క్లిష్టంగా ఉన్నదనుకున్న, రాష్ట్రాలు పన్నులను పరిశీలనకు ఉంచాలని కోరాలని కేంద్ర ఆర్థికమంత్రి చెప్పారు.

దేశానికి మొత్తం 13 లక్షల టన్నుల ఎరువులు అవసరమనీ, అందులో సగం మాత్రమే దేశంలో ఉత్పత్తి అవుతున్నదని శ్రీ కృష్ణమాచారి చెప్పారు. స్థానికంగా యిస్తున్న సహకారం నుంచి దిగుమతుల కొరుగోలు జరుగుతున్నదనీ, ఆ సహకారం అభివృద్ధిలో లేదో చూస్తుంటామని అయన అన్నారు.

రాబడి పన్ను రేటును ఇంకా తగ్గించే అవకాశం

కృష్ణమాచారి ప్రకటన: ఖర్చుపై పన్నును పటిష్ఠం చేయనున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 8: రాబడిపన్ను సమాన్యపు పెరుగుదల పరిమితం ద్వారా, ఆ పన్ను రేటును మరింత తగ్గించే అవకాశం ఉంటుందని తామాశిస్తున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు చెప్పారు.

స్థితిని అదుపులోకి వచ్చినట్లు తగ్గించవచ్చునని అయన సూచించారు. దాని ఖర్చు పన్ను మరికొంత పటిష్ఠం చేయవచ్చునని అయన వెల్లడించారు.

రాబడి పన్ను శాఖ కమిషనర్ల వార్షిక సమావేశాన్ని శ్రీ కృష్ణమాచారి నేడు ప్రారంభించారు, కంపెనీలపై పన్నుల క్రోడీకరణ ఊరో పరిటాన్లను సంబంధించిన ప్రాథమిక సూత్రాలు అవిభక్తం ఉంటాయన్నారు.

అదాయాలపై కాని ఖర్చులపైనే పన్ను విధించాలన్న వాదం సజీవంగానే ఉన్నదంటూ సంపాదనవల్ల ఏర్పడే పెరుగు సమాజానికి ఉపకరించేటటువంటి, అందువల్ల సమాజం ఎవరిని సంపదించుకున్నది కోరుతుంది అన్నారు. అసమతుల్య ఖర్చు సంఘంలో అసమానత్వ అతుకారి తీస్తుంది కనుక ఖర్చులు అదుపులో పెట్టాల్సిన్నారు. ప్రభుత్వ వ్యయపు పద్దు ద్వారా అసమతుల్య ఖర్చుకు వీలుకాని రాబడులు కొనడాన్ని యీ సంవత్సరంలో అదుపు చేయవలసి వస్తుందని అయన అన్నారు.

గవర్నరు తానుపిళ్లై కేరళకు రాక

ప్రవేంద్రం, నవంబరు 8: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ బెజ్వాడ గోపాలరెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి కాంతమ్మగారి నేడిక్కడికి వచ్చారు. వీరు కేరళ రాష్ట్రంలో పలుచోటులు పర్యటిస్తారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం నిలుపుదల

నాటో, సెంటో, సియాటో రాజ్యాలకు అమెరికా అభ్యర్థన: స్వరణ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 8 :

పాకిస్తానుకు సైనిక సహాయం క్రింద అయుధాలను సప్లయి చేయరాదని నాటో, సెంటో సియాటో రాజ్యాలను తాము కోరామని అమెరికా భారత్‌కు చెప్పింది. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఇవాళ లోక్‌సభలో ఈ విషయాన్ని వెల్లడించారు.

పి. పి. బరూవా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పాకిస్తాన్‌కు ఇతర అయుధాలు సప్లయిచేయడం ఆపివేయాలని అడగలేదని చెప్పారు.

అమెరికా అయుధాలు ఉపయోగించి ప్రయోగించినప్పుడు, అమెరికా ఆయుధాలను సప్లయిచేయడం ఆపివేయడం అనేది ఆలోచించి అడగలేదని చెప్పారు. రాబున్న ఖరీఫ్‌కాలంలో, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ, పాండిచ్చేరి, కర్నాటకాలలో ఆహార కార్పొరేషన్ పాక్షికంగా ఈ కొనుగోలు చేయనుందని అయన అన్నారు.

ఆసియా దేశాల సభలో రష్యాకు స్థానం

న్యూఢిల్లీ, నవంబర్ 8 :

ఆసియా దేశాల సభలో సోవియట్ యూనియన్ పూర్తి సభ్యజనోపు హోదాతో మొట్ట మొదటి సారిగా పాల్గొనబోతున్నది.

ఈ నెలాఖరున బ్యాంకాక్‌లో జరుగనున్న ఆసియా దేశాలకే పరిమితమయిన పరిమితి విద్య, సాంస్కృతిక సమావేశంలో సోవియట్ యూనియన్ పూర్తి సభ్యత్వదేశంగా పాల్గొంటుంది.

ఈ సమావేశపు కార్యవర్గపు సంఘం పారిస్‌లో జరిపిన తుదిసమావేశంలో భారత దేశం జరిపిన విశేషమైన కృషివల్లనే రష్యాకు స్థానం లభించబోతుంది. ఈ కార్యవర్గంలో 30 మంది సభ్యులు వున్నారు.

అధ్యక్షుడుగాక నిమిత్త 29 మంది సభ్యులలో 23 మంది రష్యా పాల్గొనాలని భారతదేశపు ప్రతినిధి శ్రీ ప్రేమ్‌కృపాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి అనుకూలంగా వోటుచేశారు. బ్యాంకాక్‌లో జరుగనున్న ఆసియా దేశాల విద్యామంత్రుల సభలో పూర్తిసభ్యత్వ దేశంగా పాల్గొనాలని రష్యాను ఆహ్వానించాలని శ్రీ ప్రేమ్‌కృపాల్ తమ తీర్మానంలో పేర్కొన్నారు. అమెరికా, బ్రిటన్, జపాన్, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, బ్రాజిల్, ఇజ్రాయిల్ దేశాలు వోటింగులో పాల్గొనలేదు.

ఆసియాదేశాలు ఒక ప్రముఖ సమావేశంలో తమకు స్థానం కల్పించటానికి కృషిచేసినందుకు యీ కార్యవర్గంలోని రష్యా ప్రతినిధి శ్రీ అలెగ్జాండర్ పాట్రిచ్ భారతదేశానికి కృతజ్ఞత తెలియజేశారు.

బ్యాంకాక్‌లో నవంబర్ 22 నుండి 29 వరకు జరిగే యీ సమావేశంలో ఆసియా దేశాల విద్యామంత్రులు పాల్గొంటున్నారు.

భారత విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాను కార్యభారం ఎక్కువగా వున్నందున ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, విద్యాసంఘంలో సభ్యుడయిన శ్రీ పయుబరువుల్ భారత ప్రతినిధులుగా పాల్గొనగలరని తెలుస్తున్నది.

భారతదేశం ప్రవేపించిన తీర్మానానికి అనుకూలంగా వోటువేసిన దేశాలలో ఆఫ్‌ఘనిస్థాన్, బర్మా, కంబోడియా, చైనా, ఇండోనేషియా, ఇరాన్, జపాన్, పాకిస్తాన్, థాయ్‌లాండ్, టర్కీ, ఫ్రాన్స్, యుఎస్ఎస్ఆర్, వియత్నాం, యుఎస్ఎ, ఇజ్రాయిల్ దేశాలు పాల్గొనలేదు.

378 మంది పాక్ సైనికుల వధ

లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8 : పొరుగువారు ప్రారంభించిన తర్వాత 378 మంది పాకిస్తానీయులు హతులయ్యారని రక్షణ మంత్రి శ్రీ యశ్వంత్ రావు చవాన్ లోక్‌సభలో చెప్పారు.

అదేకాలంలో 262 మంది భారతీయులు మరణించారని అయన వెల్లడించారు.

కేరళలో రాష్ట్రపతి పాలన పొడిగింపు

పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 8: నవంబరు 11 నుంచి మరో ఆరునెలపాటు కేరళలో రాష్ట్రపరిపాలన పొడిగింపును, నేడు పార్లమెంటు ఆమోదించింది.

ఇందుకు సంబంధించిన ప్రభుత్వ తీర్మానాన్ని అంతకు ముందు లోక్‌సభ ఆమోదించింది. ఆ తర్వాత రాజ్యసభ ఆమోదించింది.

తీర్మానం ఆమోదించటానికి పూర్వం కేరళపరిస్థితి బాగుపడేందుకు ప్రతిపక్షాలు ప్రభుత్వ సహకారం కోరుతున్నట్టు, రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు ప్రభుత్వం ఆశిస్తున్నట్టు సభ్యులకు శ్రీ నందా, సభ్యుడు శ్రీ కె. ఎన్. సింగ్ ప్రతిపాదించిన తీర్మానం 76—31 ఓట్లతో వీగిపోయింది.

గోవా మంత్రివర్గంపై అధికారపక్ష సభ్యులచే అవిశ్వాస తీర్మానం

పనాజీ, నవంబరు 8: శ్రీ బండోద్కర్ నాయకత్వంలోని గోవా మంత్రివర్గంపై అంశాలు తెచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించినట్టు అధికార పక్షానికి చెందిన సభ్యులు ఇద్దరు ఈ నెల 11 వ తేదీన ప్రకటించారు.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. కార్తీక శుక్ల పూర్ణిమ 1965 నం. నవంబరు 9 మంగళవారం మంగళ పూర్ణిమ : ఉ. 9—32 ; భద్ర : సా. 4—39 ; వర్జ్యం : తె. 4—37 మొదలు.

1965 సం. నవంబరు 10 బుధవారం బుధ పాడ్యమి : ఉ. 9—5 ; కృత్తిక : సా. 4—40;నే. వర్జ్యం: ఉ. 6-15 వరకు. తిరిగి వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన వపుంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. కార్తీక శుక్ల పూర్ణిమ
మంగళవారం

ప్రధానికి తులాభారం

—o:o—

బంగారపు బాండ్లలో 5 వేల తులాల బంగారం పెట్టాలని తిరుపతి దేవస్థానం బోర్డువారు నిర్ణయించారు. ఆ బంగారం వేంకటేశ్వరస్వామిది. ఆ బంగారాన్ని ఆవలంగా బాండ్లలో పెట్టకుండా ఇంకో కార్యక్రమాన్ని తలపెట్టారు. "తమ ప్రియతమనాయకుడైన" ప్రధాని శ్రీ శాస్త్రిని ఆ బంగారంతో తూచి దానిని బంగారపు బాండ్లలో పెట్టాలని అనుకొన్నారు. అయితే ఆ తరువాత ఇక్కడి ఇంకో సేవీ వచ్చింది. క్రిందటి నెలలో దేవస్థానం బోర్డువారు బంగారపు బాండ్లలో ఈ 5 వేల తులాల బంగారం పెడదామని నిర్ణయించారు. ఇప్పుడు ఆ బంగారంతోనే ప్రధాని మంత్రిని తూచి, తులాభారం వేసి ఇస్తే లాభంగా ఉంది? ప్రధాని ఆ 5 వేల తులాలకన్నా ఎక్కువ తూగక పోవచ్చు. కాబట్టి మొదట అన్న మాట అభావతు కాగలదన్న సంశయం వచ్చింది. అంతేగాక దేవస్థానం బోర్డు అధ్యక్షులు శ్రీ గాదిరాజు జగన్నాథరాజుగారుకూడా ఇట్లా పూర్వం వాగ్దానం చేసిన 5 వేల తులాల బంగారంతోను ప్రధానికి తులాభారం జరిపితే ముఖ్యమంత్రి కోరిక నెరవేరినట్లు కాదు కాబట్టి ఈ తులాభారానికి ఇది వరకు బాండ్లకు ఇస్తామన్న 5 వేల తులాల బంగారం కాక, అదనపు బంగారంతో ప్రధానికి తులాభారం పట్టి ఆ బంగారాన్ని కూడా ఇస్తామని తెలియజేశారు.

బంగారపుబాండ్లలో వీలయినంతవరకు వేంకటేశ్వరస్వామి బంగారం పెడితే మంచిది కానీ నష్టం లేదు, అయితే ఈ తులాభారం పద్ధతి ఈ మధ్యలో ఏమిటో అన్న జడి ఒకటి ఆలోచనకు గురికావలసిన విషయం అవుతున్నది. ప్రధాని మంత్రి అంటే దేశంలో ఎవ్వరికీ అగౌరవం లేదు. దేశానికి ఆయన అపారమైన సేవ చేశారు. దేశం అతికష్టమైన గడ్డుస్థితిని ఎదుర్కోవలసి వచ్చినప్పుడు అద్భుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించి, దేశం ఐకమత్యాన్నే గాక, గౌరవాన్ని కూడా కాపాడారు. అందుకు దేశం ఆయనకు ఎల్లకాలం కృతజ్ఞతపై వుంటుంది.

అయితే భక్తులు భగవంతుడైన వేంకటేశ్వరునికు బ్రియమైన వేంకటేశ్వరుని బంగారాన్ని వినియోగించుకోవడం ఉచితి ఉందా

నాగ జాతి సమస్య:

ఫిజో రాకపోతే పరిస్థితి పునఃపరిశీలన: శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8:

నాగ విద్రోహుల నాయకుడు ఫిజో చర్చలకై భారత్‌కు రాకూడదని నిర్ణయించుకొన్న పక్షంలో "పరిస్థితిపై మన పునః పరిశీలన జరుపవలసి ఉంటుందని," ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఫిజో తిరిగివస్తే భద్రత విషయంలో హామీ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ప్రశ్నలకు సమాధానం చెప్పుటంలో ధోరణి చేసుకుని ప్రధాని శ్రీ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు: భారత్‌కు రావటానికి ఫిజో సమ్మతించబోడని తెలిసే సమాచారమేదీ ప్రభుత్వానికి లభించలేదు.

"ఆయన తిరిగి రాని పక్షంలో పరిస్థితి మనం పునఃపరిశీలించక తప్పదు".

నాగవిద్రోహులపట్ల ప్రభుత్వం శాంతి యుత విధానాన్ని అనుసరించింది. చర్చలలో పాల్గొనేందుకు ఫిజోను భారతదేశానికి రానీయవలసిందన్న నాగవిద్రోహుల కోర్కెను అంగీకరించటం మంచిదని ప్రభుత్వం భావించింది. ఆ విమ్మట ఏదో విధంగా మనమా సమస్యను శాశ్వతంగా పరిష్కరించవలసి ఉన్నది.

శ్రీ ఇంద్రజిత్‌గుప్త ప్రభుత్వ సమాధానం చెబుతూ, నాగ ప్రాంతంలో కాల్పుల విరమణ గడువును మరో ఆరునెలలు పొడిగించవలసిందిగా అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా సంపి ప్రతిపాదనేదీ అందలేదని, శ్రీ చాలిహా పత్రికా ప్రకటనను మాత్రమే తాను చూశానని శ్రీ శాస్త్రి వివరించారు.

"కాల్పుల విరమణ గడువును మరల పొడిగించే విషయం సమగ్రంగా పరిశీలించవలసి ఉన్నది.

నాగవిద్రోహులతో శాంతి చర్చల పురోగతిని గురించి శ్రీ యశపాల్‌సింగ్ మరి 40 మందిసభ్యులు ప్రశ్న అడిగారు.

నాగభూమిలో ఫిజో పలుకుబడి అంతరించిందని స్వర్గీయ నెహ్రూ, ఫిజో జోవిదేశీయుడని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించారని శ్రీహేమ్‌బారువా ఉదహరించారు.

విస్పష్టమైన రెండు ప్రకటనలకు భిన్నంగా, ఫిజోతో చర్చించాలన్న నాగశాంతి సంఘ సూచనకు అంగీకరించటంద్వారా నాగభూమిలో ఫిజో పలుకుబడి చెరుగుదలకు ప్రభుత్వం ఎందుకు తోడ్పడుతున్నదని శ్రీ బారువా ప్రశ్నించారు. నిస్సంశయంగా భారత్‌లో అంతర్భాగమైన ఒక ప్రాంతంలో శాంతి గురించి విదేశీయుడైన వ్యక్తితో చర్చించటం నైతికంగా, న్యాయ[illegible]త్యా సముచితమేనా అనికూడా శ్రీ బారువా ప్రశ్నించారు.

ఫిజో విదేశ పౌరుడన్న మాట వాస్తవమేనని అయితే శ్రీ బారువా తదితరులు సభ్యులునాకం పార్లమెంటరీ ప్రతినిధివర్గం నాగభూమిని సందర్శించి వచ్చిన పిమ్మట, నాగవిద్రోహులతో శాంతియుత పరిష్కారానికి సర్వవిధాలా యత్నించటం అవసరమని ప్రకటించిన విషయం శ్రీ బారువాకు తెలుసేమో అని శ్రీ శాస్త్రి అన్నారు.

"ఆ సలహాకు అనుగుణంగా శాంతియుత విధానాన్నే అనుసరిస్తున్నాము. ఫిజో చర్చలకు రావాలేదని నాగవిద్రోహులు తుది అభ్యర్థన అని భావించి ప్రభుత్వం అంగీకరించింది. ఆ విమ్మట మనమేలాగూ ఏదో విధంగా నిర్ణయం గైకొనవలసే ఉన్నది. అదీగాక సంక్షిప్తంగా పరిణమించిన పరిస్థితిలో, ఫిజో చర్చలకై రావాలను కొంటే నిరాకరించరాదని భావించాము" అని ప్రధాని వివరించారు.

ఫిజో ప్రకటన

లండన్, నవంబరు 8: నాగ శాంతి చర్చలలో పాల్గొనే నిమిత్తం భారత్‌కు రావలసిందని కోరుతూ అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా పంపిన తంతి అందినదని ఫిజో నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

దానికి త్వరలో సమాధానం పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాని, తన సమాధానమేమిటో ఆయన పేర్కొనలేదు.

మణిపూర్ ముఖ్యమంత్రి వివరణ

ఇంఫాల్, నవంబరు 8: నాగభూమి సమస్య శాంతియుత పరిష్కారం కోసం ఫిజోతో చర్చలు జరిపి ప్రయోజనం లేదని తాను భావిస్తున్నట్లు మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ కోయిరంగ్‌సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

కాశ్మీర్‌పై పాక్‌కు పట్టు హక్కు లేదు

ముస్లిం మహాసభ తీర్మానం

కలకత్తా, నవంబరు 7: భారతదేశంలో భాగమైన జమ్మూకాశ్మీరుపై పాకిస్తాన్‌కు రాజ్యాంగరీత్యాగాని, చట్టరీత్యాగాని ఎటువంటి హక్కు లేదని అఖిల భారత ముస్లిం మహాసభ పునరుద్ఘాటించింది.

భారత భూభాగంపై పాకిస్తాన్ దురాక్రమణ జరిపిం దనటంలో ఎట్టి సందేహం లేదని నేడు ఆమోదించిన ఒక తీర్మానంలో ఆ మహాసభ పేర్కొన్నది.

ఇప్పటికీ పాకిస్తాన్ కాల్పుల విరమణను అతిక్రమిస్తూనే వున్నదని భారతదేశంపై విషప్రచారం కొనసాగిస్తూనే వున్నదని ఆ తీర్మానంలో వారుమిమర్శించారు.

మాతృదేశాన్ని రక్షించుకోవటంలో ప్రతి భారతపౌరుడు ఎంతటి త్యాగానికయినా సిద్ధంగా వున్నాడు. మాతృదేశానికి గౌరవ ప్రదమయినరీతిలో భారత ఉపఖండంలో శాంతి స్థాపించబడాలని శ్రీ కాజీ అలీ మీర్జా (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతన సమావేశమయిన ఆ మహాసభలో తీర్మానించారు.

హైదరాబాద్‌లో ఆదివారం 1 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆహ్వానోత్సవ సభలో ప్రసంగిస్తున్నట్టి దృశ్యం.

గ్రామ సేవక పదవి రద్దు

పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, నవంబర్ 8: గ్రామ సేవకుల పదవిని రద్దు చెయ్యాలని పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు చేసినట్లు తెలియవచ్చింది.

పరిపాలనా సంస్కరణల సంఘం త్వరలో తన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుంది. జిల్లా, ఆ దిగువ స్థాయిలలో పరిపాలనా వ్యవస్థకు సంబంధించి ఈ సంఘం పెక్కు సిఫార్సులు చేసినట్లు తెలిసింది.

ప్రాంతీయ పరిపాలనా వ్యవస్థను ఇప్పటివలెనే ఉంచాలని సంఘం భావిస్తోంది. ప్రాంతీయ అధికారులకు అధికారాలు ఇవ్వాలనీ, అట్లా ఇవ్వకపోతే ప్రాంతీయ వ్యవస్థనే రద్దు చేయాలనీ సూచించింది.

పరిపాలన సమర్థవంతంగా కొనసాగాలంటే క్రిందస్థాయిలో మరి ఎక్కువ అధికారాలు ఉండటం వాంఛనీయం కాదన్న భావంతో డివిజనల్ వ్యవస్థను కొనసాగనివ్వరాదని, కొందరు అంటున్నారు.

బ్లాక్ ప్రాంతం తాలూకా విస్తీర్ణంలో సమంగా ఉండేట్లు చూడవలసిందని స్థూలంగా సిఫార్సు చేయటం జరిగింది.

ఈనాటి తహశీల్దార్ల యోగ్యతల విషయంకూడా చర్చకు వచ్చింది. నాటికి 40 మంది తహశీల్దార్లను డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకోవాలని నిర్ణయించారు. రివిన్యూ ఇన్‌స్పెక్టర్ పదవులను పై వర్గాలలో చేర్చాలని కూడా సిఫార్సు చేయటం జరిగింది.

భారత్‌కు ఎన్ ఋణ సహాయం

నిలిపివేయలేదని జపాన్ కాన్సల్ జనరల్ వివరణ

విజయవాడ, నవంబర్ 8: భారతదేశానికి ఎన్ ఋణ సహాయాన్ని నిలిపివేయలేదని, అనుకు తెలిసినంత వరకు, తమ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదని భారతదేశంలోని జపనీస్ కాన్సల్—జనరల్ శ్రీ తకాసే నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఆసియాలోని ఇతర దేశాల కంటే భారత్‌కు ఎక్కువ ఋణ సహాయాన్ని అందజేయడం పట్ల తమ దేశంలో కొంత విమర్శ ఉన్నమాటనిజమేనని, ఆయనవన్నారు.

అయితే భారత్—పాకిస్తాన్ పోరాటం ఫలితంగా ఈ సహాయాన్ని నిలిపివేయడానికి జపాన్ నిశ్చయించుకొన్నట్లు వచ్చిన వార్తలను తాను పత్రికలలో చూశానని, తనకు తెలిసినంతవరకు తమ ప్రభుత్వం ఇంతవరకు అలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదని ఆయన వివరించారు.

శ్రీ తకాసే బాపట్ల మండి నేడు ఇక్కడకు వచ్చారు. జపనీస్ రాయబార కార్యాలయం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. నికే కూడా ఆయన వెంట ఉన్నారు. విజయవాడ సబ్ కలెక్టర్ శ్రీ కుప్పూరావు అతిథి గృహం వద్ద స్వాగత మిచ్చారు.

శ్రీ తకాసే తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ, జపనీస్ ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాంతంలో వెలువుల కర్మాగారాన్ని స్థాపించడానికి, ముందు రాష్ట్ర ప్రభుత్వం కూలవ తీసుకొనాలన్నారు.

శ్రీ తకాసే బ్రుంగం నేడిక్కడ సుంచి విమానంలో హైదరాబాద్ బయల్దేరి వెళ్ళింది.

పాక్ దుండగులపై చట్టరీత్యా త్వరలో చర్య

లోక్‌సభలో రక్షణ మంత్రి శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8:

జిమ్మూ కాశ్మీర్‌లో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీ దుండగులపై చట్టరీత్యా చర్యలు త్వరలో ప్రారంభం కాగలవని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ప్రభుత్వం తలపెట్టిన చర్య ఏమిటో చెప్పాలనటానికి ఆయన నిరాకరించారు.

కాశ్మీర్‌లో ప్రవేశించిన పాక్ అతిక్రమణ దుండగుల గురించి వచ్చిన ప్రశ్నావళి పరకు సమాధానమిస్తూ శ్రీ చవాన్ పై విధంగా అన్నారు.

భారత్‌పై దాడి జరిపిన నేరంపై పాక్ దుండగులపై కేసులు ఎందుకు దాఖలు చేయలేదని శ్రీ పి. ఆర్. పటేల్ ప్రభృతులు ప్రశ్నించారు.

యూరి, పూంచ్ మండలాన్ని భారత సేనలు ఆక్రమించటంతో పాక్ దుండగులు దాడి జరిపే అవకాశం తగ్గిందనీ ఉద్రిక్తత సడలింపుకు తోడ్పడిందనీ, పాకిస్తాన్ ఆ ప్రాంతంలో దుండగులకు శిక్షణ ఇచ్చిందనీ, వారికొరకు అహరంగా ఆయుధాలు నిల్వ చేసిందనీ శ్రీ చవాన్ వివరించారు.

రాజస్థాన్ పంటభూమికై పాకిస్తానీల దురాశ

శత్రుదాడులను మన బలాలు తిప్పికొట్టిన ఉదంతాలు

గంగానగర్, నవంబరు 8: రాజస్థాన్‌లో అత్యంత సారవంతమైన గంగానగర్ ప్రాంతాన్ని చేజిక్కించుకోవాలని పాకిస్తానీలు పెక్కుసార్లు యత్నించగా త్రిప్పి కొట్టామని భారత సైన్యాధికారి నేడిక్కడ తెలిపారు.

ఈ రంగంలో 100 మైళ్ళ పొడవున ఉన్న సరిహద్దులో భారీగా ఉన్న మన వారికి అన్ని అక్రమించుకోవాలని పాకిస్తాన్ సరిహద్దు రక్షణ దళాల వారు పెక్కుసార్లు దొంగదాడులు దాడులు జరిపారు. కాని వారి ఆటలు సాగలేదు. యుద్ధవిరమణకు సుంచం. తర్వాత కూడా వారి యత్నాలు నేశారు, అయితే వారి దాడులన్నిటిని మన బలాలు త్రిప్పికొట్టినవి.

సెప్టెంబర్ 15, అక్టోబర్ 27 తేదీలలో మధ్యభాగంలో గంగానగర్ రంగంలో జరిగిన సంఘర్షణలలో 20 మంది పాక్ రేంజర్లు హతులైనారు. మన పక్షాన ఒకరు మరణించారు. నలుగురు గాయపడ్డారు.

రాజస్థాన్ సాయుధ పోలీసు దళం ఈ రంగంలో మన సరిహద్దును కాపాడటంలో సమర్థవంతమైన ధైర్యంతో వ్యవహరించిందని ఆయన అన్నారు.

గంగానగర్ రంగం భాగా సుంచి లాహౌర్ వరకు వ్యాప్తమై ఉన్నది. ఈ ప్రాంతంలో పెక్కు కాల్వలు ఉన్నాయి. ఈ ప్రాంతపు భూమి అత్యంత సారవంతమైనది. కొన్ని చోట్ల ఎకరానికి 45 మణుగుల ధాన్యం పండుతుంది.

ఖమ్మంజిల్లా భూములకు శిస్తు రిమిషన్

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 8:

పంటలు దెబ్బతిన్న సందర్భాలలో, నల్లి భూములకు శిస్తు రిమిషన్ ఇవ్వవలసిందనీ, కౌలుదారులపట్ల సుంచి ఋణాల వసూలు నిలిపివేయవలసిందనీ ఖమ్మం జిల్లా కలెక్టరు అదేశాలు జారీ అయ్యాయి.

ఖమ్మం జిల్లాలో పర్యటించి ఈ ఉదయం రాజధాని నగరానికి తిరిగివచ్చిన రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు ఇక్కడ ఈ సంగతి తెలియచేశారు.

ఖమ్మంజిల్లాలో తీవ్రమైన కరువు స్థితులు నెలకొన్నవని అంగీకరిస్తూ, కష్టనష్టం జరుగడమనేది పంటల నిమిత్తం రు. లక్ష జిల్లా కలెక్టరు అదేశంలో ఉంటుంది జరిగిందని, జిల్లాలో ప్రజలకు పనులు చూపేందుకు మంజూరైన పథకాలు శీఘ్రంగా అమలు అయ్యేట్లు చూడవలసిందనీ కలెక్టరుకు ఆదేశించమని మంత్రి చెప్పారు. కొన్ని చోట్ల నీటి సరఫరాకు కుంటలు నిర్వహించనీ, పూడికలు పూడిక తీయించవలసిందిగా అధికారులకు ఆదేశించటం జరిగిందనీ ఆయన చెప్పారు.

రాష్ట్రముఖ్యులు శ్రీ డి. సంజీవయ్య, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి రెవిన్యూమంత్రులతోపాటు ఖమ్మం జిల్లాలో పర్యటించారు.

రొడీషియా సమస్యపై మాల్టాలో తిరిగిచర్చలు

స్మిత్‌కు విల్సన్ ఆహ్వానం

లండన్, నవంబర్ 8:

రొడీషియా సా తంత్ర్య సమస్యపై తంకు, రొడీషియా ప్రధాని శ్రీ ఆయాన్ స్మిత్‌కు మధ్య మాల్టాలో మరొక సమావేశం జరగాలని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ గత రాత్రి ప్రతిపాదించారు

శ్రీ స్మిత్ కొత్తగా ప్రవేశ లేఖకు ఇచ్చిన ప్రత్యుత్తరంలో శ్రీ విల్సన్ ఈ ప్రతిపాదనను చేశారు.

మాల్టా సమావేశానికి ముందుగా రొడీషియా ప్రధాన న్యాయమూర్తి సర్ హ్యూగ్ బెట్టీ, లండన్‌కు వెంటనే వచ్చి రాయల్ కమిషన్ ఏర్పాటును గురించి తనతో సంప్రతించాలని కూడా శ్రీ విల్సన్ సూచించారు. ప్రస్తుత రాజ్యాంగం ప్రతిపదికగా రొడీషియాకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించేందుకు నిశ్చయమైన ప్రతిపాదనను రూపొందించడానికి రాయల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఇదివరలో ప్రతిపాదించడం జరిగింది. ముగ్గురు సభ్యులు ఉండే ఆ కమిషన్‌కు సర్ హ్యూగ్ బెట్టీ అధ్యక్షులుగా ఉండాలనికూడా నిర్ణయించారు.

రొడీషియాలో గత వారమంతా అత్యవసర పరిస్థితిని ప్రకటించినందువల్ల కమిషన్ ఎలా పనిచేయగలదన్న విషయాన్ని గురించి సర్ హ్యూగ్ బెట్టీ తానకు మొదట సర్వులు జరగాలని శ్రీ విల్సన్ తన లేఖలో పేర్కొన్నారు.

ఆ తర్వాత రాయల్ కమిషన్‌పై ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నంలో శ్రీ ఆయాన్ స్మిత్, తాను కలుసుకోవలసి వస్తుందని శ్రీ విల్సన్ తెలిపారు.

వచ్చే వారంలో శ్రీ స్మిత్‌ను మాల్టాలో కలుసుకొనే వీలుపడగలదని శ్రీ విల్సన్ ఆశిస్తున్నారని బ్రిటిష్ ప్రభుత్వ వర్గాల వారు చెప్పారు. శ్రీ స్మిత్ సాలిస్బరీ నుంచి మాల్టా వెళ్లడానికి బ్రిటిష్ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు చేయగలదనికూడా వారు అన్నారు.

పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ, ఆశారహితంగా మాత్రంలేదని శ్రీ విల్సన్ భావిస్తున్నట్లు వారు తెలిపారు.

రొడీషియా సమస్యపై సంప్రతింపులకు యింకేమాత్రం అవకాశాలు లేవనికూడా శ్రీ విల్సన్ అభిప్రాయపడడం లేదని వారు చెప్పారు.

రొడీషియా ప్రజల అభిప్రాయాన్ని ఏలా సేకరించవలచుకొన్నదీ తెలియచేస్తూ కమిషన్ ఏకగ్రీవంగా ఒక తాత్కాలిక నివేదికను సమర్పించే సమస్యను గురించి చర్చించడానికికూడా తాను సిద్ధంగా ఉన్నానని శ్రీ విల్సన్ శ్రీ స్మిత్‌కు తెలిపారు.

చర్చకు స్మిత్ వైముఖ్యం

సాలిస్బరీ, నవంబర్ 8: రొడీషియా స్వాతంత్ర్యం విషయాన్ని గురించి మాల్టాలో బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తో తాను చర్చలకు దానికి ఎలాంటి అవకాశం లేదని రొడీషియా ప్రధాని శ్రీ స్మిత్ నేడిక్కడ చెప్పారు.

తీరలో రష్యానుండి జలాంతర్గాములరాక

సోమన్ ప్రకటన

విశాఖపట్నం, నవంబరు 8: విశాఖపట్నంలో ఒక నౌకాదళ డాక్‌యార్డ్ నిర్మాణానికి సలహాసమ్యాలాని కమ్మన నిపుణులబృందం ఒకటి త్వరలో యిక్కడికి రానున్నదని, త్వరలోనే రష్యానుండి కొన్ని జలాంతర్గాములు భారతదేశం రాగలవని నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ సోమన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు.

భారతదేశంలో జలాంతర్గాముల స్థావరం ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో తెలియచేయటానికి ఆయన నిరాకరించారు. భారత నావికాదళ విస్తరణను గురించి ఆయన ప్రస్తావించి మొదట కొన్ని పాతనౌకల స్థానే కొత్తవాటిని సంపాదించాలని పుద్దదని అన్నారు.

విశాఖపట్నంలోని నౌకాస్థావరంలో జరిగిన బహిరంగసభలో ఈయనయం నౌకాదళప్రధానాధికారి వైస్ అడ్మిరల్ ఎం. ఎస్. సోమన్ తాత్కాలిక కమాండర్ క్రైటన్ మాల్టాదీ రియర్ అడ్మిరల్ సెంటీ అధికారి రామనాథ్‌కు నావికాదళపతాకాన్ని బహూకరించారు.

లిటిల్ అండమాన్ అనే చిన్న నౌకను బాంబాయి రేవుకుండి అండమాన్ దీవులలోని ఫ్లెయర్‌రేవు వాతావరణం అతి క్లిష్టంగావున్నసమయంలో చేరవేయవలసి వచ్చింది. కమాండర్ రియర్ అడ్మిరల్ తనకు తానే లూ క్లిష్టతర కార్యానికి ముందుకు వచ్చారు. 1964 ఏప్రిల్ 14 వ తేదీ ఆయన ఆ నౌకను తీసుకొని బయలుదేరారు. నౌకా యంత్రాలు చెడిపోయినా, వాతావరణం బాగా లేకపోయినా ఆయన, ఆయన సిబ్బందీ ధైర్యసాహసాలతో ప్రయాణం సాగించారు. వాతావరణం ఏమాత్రం బాగాలేని ఒక సమయంలో ఆ నౌక సిబ్బందిని మరొక పెద్ద పోడలోనికి దిగివేసి, లూ పోడను నడిసముద్రంలో వదలివేయాలనిగూడ అనుకొన్నారు. అయితే కమాండర్ రియర్ అడ్మిరల్ యింకను సమ్మతించలేదు. అతిప్రయాసతో ఆయన తమ నౌకను మరణ్ణలంగా అండమాన్ దీవులకుచేర్చి, మే 25 వ అక్కడి ప్రభుత్వానికి అందజేశారు. ఈ సాహసకృత్యానికి కమాండర్ రియర్ అడ్మిరల్ లాక్రిష్ణన్ పతకం అభించింది.

అండమాన్, నికోబార్ దీవులతో నిండిన మునిగిపోతున్న నౌకను నామమాత్ర అతిసాహసంతో ఒక చిన్న నావలో చెన్నకు తీసుకొని పోటీ ఆఫీసర్ రామనాథ్‌కు నావికాదళ పతకం బహూకరించబడింది.

రొడీషియా స్వాతంత్ర్యం

ఏకపక్ష ప్రకటన త్వరలో వెలువడే సూచన

సాలిస్బరీ, నవంబరు 7: బ్రిటిష్ ప్రధానికి రొడీషియా ప్రధానమంత్రి విన్న పంపిన రాజకీయ దృష్ట్యా కొద్దిరోజులలో స్వాతంత్ర్యాన్ని రొడీషియా ప్రభుత్వం ఏకపక్షంగా ప్రకటించగలదని భావ్యడి పరిశీలకులు భావిస్తున్నారు.

ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రదింపు అసు ఇక అవకాశం లేదనే తాము భావిస్తున్నట్లు రొడీషియా ప్రధాని శ్రీ స్మిత్ బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు విస్పష్టం తెలిపారు.

—o:o—

త్రిపుర సరిహద్దులో పాక్ అతిక్రమణలు

కలకత్తా, నవంబరు 7: గత సెప్టెంబర్ 23 వ తేదీన యుద్ధవిరమణ అమలులోకివచ్చింది అనాయుడు, త్రిపుర—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ ఇంతవరకు 8 సార్లు సరిహద్దులను అతిక్రమించినట్లు త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్. సింగ్ నేడిక్కడ పేర్కొన్నారు.

పాకిస్తాన్ భారత గగనతలాన్ని కూడా ఒక పర్యాయం అతిక్రమించిందని ఆయన చెప్పారు.

మన విమానబలానికి కలిగిన నష్టం భర్తీ

ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ వెల్లడి

కలకత్తా, నవంబరు 8:

తూర్పున పాకిస్తాన్‌తో జరిగిన పోరాటంలో భారత విమాన బలానికి కలిగిన నష్టాన్ని "అప్పటికే భర్తీ చేసుకోవటం జరిగింది"ని విశాఖపట్నం నేవాని ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ నేడు ఇక్కడి చెప్పారు.

"ఈ పోరాటంలో మనం నష్టపోయిన ప్రతిదీ మన వద్దకు చేరుకున్నది. శత్రువు కన్న మన విమానాలు నష్టపోయాయి. కాని మన విమానాలలో చాలా వాటిని మరమ్మత్తు చేయగలిగాము" అని కూడా మార్షల్ అర్జున్‌సింగ్ ఇక్కడి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పోరాటంలో విమానబలం వహించిన పాత్రను పరిశీలించగా చెబుతూ, "మన విమానాల సిబ్బంది నమ్మదగిన తరుణాలలో సంతృప్తి నిచ్చింది అయిన విధంగా" అని ఆయన వివరించారు.

సరోయిన సమయాలలో కాకుండా పిరిస్థితి విమానబలం మన విమానబలంకంటే అధికమైనప్పుడు ఏమి చేయగలిగింది? అని ప్రశ్నించగా "వారి ఆధిక్యత ఏమీలేదు. పై చెయ్యి అనుకున్నది రాష్ట్రవారు ఈ పోరాటంలో రోల్పోయారు" అని ఆయన ప్రత్యుత్తరమిచ్చారు.

మనకు కలిగించిన నష్టాన్నిగూర్చి పాకిస్తాన్ పలుమారులు ప్రగల్భాలు తమకు లభ్యమైనట్లు కలిగిస్తున్నాయని ఎయిర్‌మార్షల్ తెల్పారు. భారత భూభాగంమీద పాకిస్తానీలు రాత్రివేళ దాడి జరిపారని, ఆ సమయంలో మామూలుగా ఏదీ స్పష్టంగా కనిపించలేదనీ, అందువల్ల ఇప్పుడు వారు చెబుతున్న మాటలను మామూలుగానే నమ్మే వీలు ఉంద[illegible]

రొడీషియా స్వాతంత్ర్యం

ఏకపక్ష ప్రకటన త్వరలో వెలువడే సూచన

సాలిస్బరీ, నవంబరు 7: బ్రిటిష్ ప్రధానికి రొడీషియా ప్రధానమంత్రి విన్న పంపిన రాజకీయ దృష్ట్యా కొద్దిరోజులలో స్వాతంత్ర్యాన్ని రొడీషియా ప్రభుత్వం ఏకపక్షంగా ప్రకటించగలదని భావ్యడి పరిశీలకులు భావిస్తున్నారు.

ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రదింపు అసు ఇక అవకాశం లేదనే తాము భావిస్తున్నట్లు రొడీషియా ప్రధాని శ్రీ స్మిత్ బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు విస్పష్టం తెలిపారు.

—o:o—

త్రిపుర సరిహద్దులో పాక్ అతిక్రమణలు

కలకత్తా, నవంబరు 7: గత సెప్టెంబర్ 23 వ తేదీన యుద్ధవిరమణ అమలులోకివచ్చింది అనాయుడు, త్రిపుర—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ ఇంతవరకు 8 సార్లు సరిహద్దులను అతిక్రమించినట్లు త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్. సింగ్ నేడిక్కడ పేర్కొన్నారు.

పాకిస్తాన్ భారత గగనతలాన్ని కూడా ఒక పర్యాయం అతిక్రమించిందని ఆయన చెప్పారు.

పైకోర్టు స్థాపన పాక్ రాజ్యాంగానికి సైతం విరుద్ధం

న్యూఢిల్లీ, నవంబరు 8: పాకిస్తాన్ రాజ్యాంగం ప్రకారమే అయినా హైకోర్టులను నిర్మించు చేయటమనేది "పూర్తిగా న్యాయవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం ధర్మవిరుద్ధం" అని అయినా, పాక్ పరిశీలకుల శాఖ మంత్రి శ్రీ రాజమన్నార్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ విషయంపై గత వారం సభలో తాను చేసిన ప్రకటనపై ప్రశ్నలకు సమాధానం చెబుతూ, నిర్బంధించిన పరిస్థితులలో భారత సమయం విషయంలో పాక్ ప్రభుత్వం స్వేచ్ఛా ఏ చర్యనూ భారత్ గుర్తించబోదని అయన అన్నారు.

"అట్టి పరిస్థితులు గురించి వ్యాపార లాభాలేమి పూర్తయిన వారి ఎత్తుకోలేనంగా కుగే చర్యలను బాధ్యులు కారులు. అ సమయం కుదిరి ఇరుగులు ఎదిరి చేయబోయే పనిం గుర్తించుకోగలరు. వారిని దగ్గర ఉంచుకోవడం అంటే చాలా సులభం పరిగణ పట్టబడ్డవారే పరిగణిస్తాను".

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

నెం 23/టి. ఎస్ ఐ 1965-66 పబ్లిక్ వర్క్స్ కార్యాలయము

తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్. నారాయణగూడ, హైదరాబాద్. 27(ఎ పి.)

క్రింద పేర్కొనిన టెండర్లు, రిజిస్టరు చేయబడిన కంట్రాక్టర్ల నుండి, సరఫరాలు ప్రతిష్ఠగలిగిన సంస్థల (Firms of Repute) నుండి మూసివేసిన టెండరింగ్ పద్ధతిలో 3—00 గం. లకు ఈ క్రింద నిర్దేశించిన తేదీన వేలంలోనూ అప్పగించబడినవి. టెండర్లు అదే రోజు సా. 3—30 గంటలకు తెరువబడును. కంట్రాక్టర్లచే నింపబడవలసిన వివరాలు, షరతులు

క్రమ సంఖ్య	పనిపేరు	కంట్రాక్టు రూపము	ధరావతు రూపము	టెండరు స్వీకరించు తేది	పనిపూర్తి చేయు కాలము	టెండరు నిర్వహించు నిలయ	టెండర్లు అందజేయు తేదీలు	టెండరు పత్రములు దరఖాస్తు స్వీకరించేతేది—వివరణ
1.	మాల్కాపూర్ గ్రామం నిజామాబాదు జి. మరియు జిల్లాలో మొలాలకిరిత్వ పథకమునకు	L.S. 3650	రు. 17—11—65	టెండరు నమోదు తేదీనుండి 15 రోజులు	టెండరుపత్రి ఒక జోయిలేదుగా తెలుపబడును	12—11—65 నుండి 15—11—65	13—11—65	
2.	నిరికొండ గ్రా. ఆలేమూర్ తా. నిజామాబాదు జి. లో బోడ్డి మామిడిదెరువు నిర్మాణము.	L.S. 7325	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	
3.	మరిరూపాల గ్రా. భోజగిరి తా. నల్లగొండ జి. లో ఏడుల చెరువు మరమ్మతులు మరియు లాదాలాలు.	L.S. 2800	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	
4.	మూసీనదినుండి తెప్పల కాలువ, శ్రీపురుర్ల పట్ట మరియు వారి చెరువుకాలువలు, పెంబర్తి గ్రామం రామన్నపేట తాలూకా, నల్లగొండ జి.	L.S. 2500	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	
5.	భోజగిరి తా. నల్లగొండ జి. లో రాజలకట్ట ఆనికట్ మరమ్మతు.	L.S. 1500	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	
6.	మామిడిపల్లి గ్రా. రామన్నపేట తా. నల్లగొండ జి.లో ఉర్లి చెరువు మరమ్మతు.	L.S. 2400	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	
7.	పకిగొండ వాటర్ వర్క్స్ నిర్మాణము, రామన్నపేట తా. నల్లగొండ జిల్లా.	L.S. 6250	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	

1. టెండర్లు పైన ఇవ్వబడిన కాలములో ఆఫీసు పనివేళలు మినహా సూపరింటెండింగ్ ఇంజనీరు, సి. డబ్ల్యు. డి., టి. ఐ. పర్కిల్, హైదరాబాదు నుండి తీసుకోవలెను.
2. టెండరు ఇవ్వని పరిస్థితిలో కూడా టెండరు విలువ తిరిగి ఇవ్వబడదు.

(సం.) ఆర్ సి. రావు.

సూపరింటెండింగ్ ఇంజనీరు, సి. డబ్ల్యు. డి., తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్ట్ సర్కిలు.

జ్యోతిష్యం—శాస్త్రీ ప్రశ్న

మీ పుట్టిన తేదీ, సమయం పంపండి. మీ జీవితంలో జరిగిన, జరగబోయే ముఖ్య సంఘటనలు, ఆదాయం, ఆరోగ్యం, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆస్తి, వ్యాపారం, ఉపశమనం మొదలగు వివరాలు తెలియజేయబడును. ఈ పోటీ నిర్వహించబడునది—ఎస్. ఎ. పరీక్ష, అస్ట్రాలజర్, కుప్పం (చిత్తూరు జిల్లా), ఆంధ్రప్రదేశ్.

పెబ్బోలు-అప్. మార్కెటింగ్ సొసైటి, నారాయణపురం

టెండరు ప్రకటన

చ

ఇవి తెలుసుకోవలెరా?

విద్యాదర్శిని:-మీ పిల్లల బాగుకి పనికొచ్చే కొన్నివందల ఉపయోగవిద్యా వివరాలు రూ.5-00
చేతిపనులు:-ధనసంపాదనకు పనికొచ్చే అనేక వందలమంచిసరుకులు చేసే సులభ మార్గాలు రూ.3-50
మంత్రశక్తి:-మీకోర్కెలు సిద్ధింపజేసే అనేకమంత్రాలు
హాటి గొప్పరహస్యాలు, సాధన మార్గాలు. రూ.3-50
జీవితరహస్యాలు: మీదాంపత్యసుఖానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామ సూత్రాలు రూ.3-50
యువతి:-స్త్రీలను గురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు. రూ. 3-50.
సంతానము.-అవసరం లేనపుడు గర్భం రాకుండా 60 నవీన సులభ మార్గాలు. రూ. 3-50
పోస్టుఖర్చులు లిఖిత, దేశసేవ, ప్రచురణలు, ఏలూరు, బంద్రకు వ్రాస్తే వి.పి.పోస్టుద్వారా పంపబడును.

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రధాన వైద్యులు
ఆర్.శంకరనారాయణన్, D.A.BL

ప్రసిద్ధ సర్జన్ వైద్యులు చర్మవ్యాధుల నిపుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర, తెల్ల పచ్చలు, చిడుము, సవాయి గజ్జెల వ్యాధులుగలవారు వారిని సంప్రదించి ఔషధములు పుచ్చుకోవండి.

కడప: 9-11-65 మైసూర్ మెడికల్ కేవ్, మెయిన్ రోడ్;
తిరుపతి: 10-11-65 న్యూ భీమా లాడ్జి, రైల్వేస్టేషన్ సమీపం;
కాళహస్తి: 11-11-65 భీమా లాడ్జి;
నెల్లూరు 12-11-65 న్యూకోమలాలాడ్జి.

ANANDA VAIDYASALAI,
PALNI (S.I.)

విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు & నెల్లూరు
ప్రజలకిలిపు సమర్పించి
దర్శనం కార్యక్రమము

మీ జబ్బులకన్నింటికి
కవిరాజ్
పండిట్
దుర్గాదత్తశర్మ
వైద్యవాచస్పతిని సంప్రదించండి

విశాఖపట్నం : 6 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ ఊటీ, దాబాగార్డెన్స్, పోన్ : 2331
రాజమండ్రి : 7 నవంబరు (ఉ 7.30 నుండి సా. 5.00) శాంతినివాస్, పోన్ : 267.
మచిలీపట్నం : 8 నవంబరు (ఉ. 7.30 నుండి మ. 2.00) ఇంద్రభవన్ హోటల్, పోన్ : 16.
విజయవాడ : 8 నవంబరు (సా. 4.00 నుండి రా. 7.00), & 9 నవంబరు (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.00) వెల్కం హోటల్, సుమతి బిల్డింగ్, గాంధినగర్, పోన్ : 286.
గుంటూరు : 10 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడు, పోన్ : 181.
నెల్లూరు : 11 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్డు, పోన్ : 100.
క్షణంకూడ ఆలస్యముచేయకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.
పై కార్యక్రమము గుర్తుంచుకొని వారి గొప్ప వైద్య సలహాను పొందండి.
* గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * సమలిలదుర్వ్యయము * మూర్ఛ * ఉబ్బసము * బీర్శాశయ వ్యాధులు * అతి మూత్రము * మూలవ్యాధులు * విషరక్తములు * శ్వేతకుష్ఠు * సంబంధవ్యాధులు ఇతర రకములైన లనేక వివాగములు :

KALPA PHARMACY
NAVARATNA CHOWK
JULLUNDUR CITY
(EAST PUNJAB)

KP-NP-44

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 8 : కె. జయ ప్రకాశ్ రావ్ అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	70—80
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	62—64
4. పసుపు	105—125
5. కందులు	94—96
6. ఎర్రకందులు (చిన్నవి	84—86
7. పెసలు	86—95.45
8. మినుములు	82—85.85
9. సంకలు	
10. శనగలు	160—163
11. ఉలవలు	58—60
12. బెల్లము	32—53
13. మిర్చి	280—330
14. చింతపండు	140—235
15. ఉల్లిగడ్డ	24—36
16. గోధుమలు	118—135
17. ఎర్ర గోధుమలు	110—112
18. మక్క గోధుమలు	120—121
19. బియ్యములు	100—104.50
20. నువ్వులు	170—205
21. ఇలాతి పలుకు చిన్నది.	126—147
22. ఇలాతిపలుకు పెద్దది	150—185
23. ఆముదాలు	105—110
24. ప్రత్తి గింజలు	75—80
25. మంచిమానె	
26. పెద్ద కందిపప్పు	129.00
27. చిన్న కంది పప్పు	116.00
28. మినుప్పప్పు	108.00
29. పెసరపప్పు	124.00
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	110—125
32. అంకపప్పు	
33. ధనియాలు	280—315
34. ఇలాతికాయ	110—115

వెండి మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 8: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధిఝాంబార్ బజార్, హైదరాబాద్, పోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 300—00
2. వెండి 10 గ్రాములు రు. 3—06

ముస్లిం ధర్మ సంస్థలకు మళ్లీ విరాళాలు ఇచ్చే సమస్య

రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు హోమ్‌మంత్రి అహమ్మద్ అలీఖాన్ వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 7—జాగీర్, సర్ఫ్‌ఖాస్ ప్రాంతాలలో మత సంబంధమైన ధర్మ సంస్థలకు గతంలో భూమి వచ్చిన లెఖ్కంలూపమైన గ్రాంట్లను, మామూళ్లను పునరుద్ధరించే సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు ముస్లిం ధర్మ సంస్థల మంత్రి శ్రీ అహమ్మద్ అలీఖాన్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

జాగీర్లు రద్దు కాక పూర్వం ఈ సంస్థలకు జాగీర్దారులు, సర్ఫ్‌ఖాస్ అధికారులు లెఖ్కం లూపంలో గ్రాంట్లు, మామూళ్లు ఇచ్చి తోడ్పడేవారనీ, జాగీర్లు రద్దు అయిన అనంతరం ఈ సంస్థల ఆస్తిపాస్తులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వచ్చిందనీ మంత్రి వివరించారు.

ఈ గ్రాంట్లను వెనుకటంచి పునరుద్ధరించే సమస్య ఇటీవల ఢిల్లీలో జరిగిన కేంద్ర వాక్ఫ్ మండలి సమావేశంలో ప్రస్తావించబడిందని శ్రీ అహమ్మద్ అలీఖాన్ తెల్పారు. కొంతకాలం క్రితం శ్రీ అహమ్మద్ అలీఖాన్ ఆర్థిక, రెవిన్యూ, హోమ్ శాఖల కార్యదర్శులను సమావేశ పరచి, ఈ విషయం చర్చించారు. జాగీర్లు రద్దు కాక పూర్వం విరాళాలు పొందుచూ వచ్చిన పైన సంబంధమైన ధర్మ సంస్థలకు తిరిగి ఆ సదుపాయం కల్పించడానికి ఈ సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకరించటం జరిగింది.

ఈ సందర్భంలో అర్హత యోగ్యమైన కార్య తీసుకునేందుకు ఈ విరాళాలను, మామూళ్లను ప్రభుత్వం పరిశీలిస్తాందనికూడా మంత్రి తెలియజేశారు.

కేంద్ర వాక్ఫ్ మండలి డిప్రీయ సమావేశం నాలుగు ఉప సంఘాలను నియమించిందనీ, వీటిలో మొదటి ఉపసంఘం "మద్రాసు", "బొంబాయి"ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించగలదని తెల్పారు. రాష్ట్ర వాక్ఫ్ బోర్డులు సాంకేతిక, వృత్తి విద్యా సంస్థలను ఏర్పాటు చేయటం అవకాశాలను గూర్చి రెండవ ఉపసంఘం దర్యాప్తు జరుపుతుందని, మెహదీనవాజ్ జంగ్ అధ్యక్షతను నియమించబడిన మూడవ ఉపసంఘం అఖిల భారత ప్రాతిపదికపై వాక్ఫ్ ఎస్టేట్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే సమస్యను పరిశీలిస్తుందని ఆయన వివరించారు.

రాష్ట్ర వాక్ఫ్ బోర్డు కార్యకలాపాలలో అక్రమాలు జరుగుతున్నాయంటూ వచ్చిన ఆరోపణల దర్యాప్తుకై గవర్నరు ప్రత్యేకాధికారిగా నియమించబడిన డిప్యూటీ కార్యదర్శి శ్రీ హసన్ అలీఖాన్ ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించాలనీ, ప్రభుత్వం ఆ నివేదికను శ్రద్ధగా పరిశీలిస్తున్నదనీ కూడా మంత్రి తెలియజేశారు.

ఇప్పటి రాష్ట్ర వాక్ఫ్ బోర్డును రద్దు చేసి, ప్రభుత్వం దాని నిర్వహణకు పూనుకోవాలన్నట్టు ఈ నివేదిక చేసిన సిఫార్సులలో ఒకటని తెలియవచ్చింది.

హైదరాబాద్, నవంబరు 6 : ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో సభ్యులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య 1/4 శతం వడ్డీ ఉండే 1968 జాతీయ రక్షణ బాండ్లు 1,000 రూపాయలని కొన్నారు.

జరిమానా తానే చెల్లించిన మెజిస్ట్రేటు

వెల్లూరు, నవంబరు 8 : ముద్దాయికి లాసు విధించిన జరిమానాను వెల్లూరు జిల్లా మేజిస్ట్రేటు నిన్న తానే చెల్లించారు.

ముగ్గురిపాలిటీ అన్నమలై చెల్లించవలసినదుకు ఒక ముదుసలి లంబాడీ స్త్రీపై కోర్టులో కేసు పెట్టారు. ఈ ముదుసలి పేరు చాంద్‌బీ తాను పూర్తిగా చదివిపోయ్యానని, ఇచ్చిన విధించిన ఒక రూపాయి జరిమానా కూడ చెల్లించలేని స్థితిలో ఉన్నానని ఆమె కోర్టులో విన్నవించుకున్నది.

ఆమె ఇంటిలో ఉన్నవారు చిత్తం వచ్చినట్టు ఒడ్డె చెల్లించేవారనీ, గత కొన్ని నెలలుగా అది భారీగానే పడి ఉన్నదని తదకు బంధువులు ఎవరూ లేనని కోర్టులో ఆమె చెప్పిన అట్టి పూర్తిగా గాథను విని మేజిస్ట్రేటు కరగిపోయి ఆ రూపాయి జరిమానా తానే చెల్లించారు.

పంట పరిస్థితి పట్ల ఆందోళన తగదు

ప్రజలకు రివెన్యూ మంత్రి హితవు

భువనేశ్వరి, నవంబరు 7 : రాష్ట్రమంతా ప్రస్తుత పంట పరిస్థితిని, దాని అందోళన నిస్సిగ్గా వెంటపడ్డని రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రఘుచంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ఏడు ప్రకృతి వైపరీత్యాల మూలంగా పెక్కు జిల్లాలు క్షామపరిస్థితులను ఎదుర్కోవలసి వస్తున్నదని, ప్రజలకు తిండి గింజలు, పశువులకు గ్రాసం లభించక మిగిలిపోవడం కొరవకు గురికావలసి ఉంటుందని, మంత్రి హెచ్చరిక చేశారు.

శ్రీ రఘుచంద్రారెడ్డి మొన్న రేవ లేదీన కల్యూరులో మాట్లాడుతూ ఈ ప్రస్తావన తెచ్చారు. భువనం బిల్లులో తక్షణం తీసుకొనవలసిన సహాయక కార్యక్రమాలపై నిమిత్తం ప్రభుత్వం రు. 1 లక్ష కేటాయించిందని, తెల్పారు.

మంత్రి బిల్లులోని క్షామ పీడిత ప్రాంతాలలో పర్యటించి, ఎండిపోయిన పంటలను, నీరుగారిన చేనులను తిలకించారు. పలువురు రైతులు ప్రతినిధులు మంత్రికి విజ్ఞప్తి పత్రాలు సమర్పించుకున్నారు.

పరంగల్లు జిల్లాలో అనావృష్టి

60 వేల ఎకరాలలో పంటలకు దెబ్బ

వరంగల్, నవంబరు 6—గత రెండు మాసాల్లోనూ వర్షాలులేక పొలాటంచేత వరంగల్లులో పరిస్థితి దెబ్బతినింది అందుచేత పంట బాగా బాగా తగ్గి జిల్లా అవసరాలకు సరిపోయే టంతవరకే సంభవించింది, మిగలు జిల్లాగా మాత్రం ఉండబడింది ఒక అధికార ప్రతినిధి నిన్న విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. ప్రస్తుతం, జిల్లాలో కొరత మాత్రం లేకపోవలేదని వీరు చెప్పారు.

జిల్లాలోని చిన్న చెరువులు నీళ్లులేక ఎండిపోయినవి. వరకాల ప్రాంతంలో తప్ప, మిగిలిన ప్రాంతంలో వర్షాలు పడలేదు. చేన్నీ ఎండిపోయినై ఈ అనావృష్టివల్ల, సుమారు, 60,000 ఎకరాలు దెబ్బతినినై. వర్షాలు లేనందువల్ల, వాతావరణంలో తేమ లేనందువల్ల రాబిపైరుల స్థితి నిరుత్సాహకరంగా వున్నదని కూడ ఈ అధికార ప్రతినిధి తెలియచేశారు.

ప్రధానికి ఘనంగా సన్మానం

రాజమండ్రిలో సన్నాహాలు

రాజమండ్రి, నవంబరు 6 : ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి శనివారం 20వతేదీన ఇక్కడకు వచ్చినప్పుడు ఘనంగా సన్మానం చేయడానికి సన్నాహాలుచేస్తే నిమిత్తము, తూర్పు గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బలిమి సత్యనారాయణరావు అధ్యక్షులుగా, టౌన్లు, పట్టణ గోదావరిజిల్లాల రాష్ట్ర శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు తదితర ప్రముఖులు, సభ్యులుగాను ఒక సన్మాన సంఘం ఏర్పాటయింది. రక్షణ నిధికి, ఆగిన మొత్తము సేకరించి ప్రధానికి బహూకరించవలసినదిగా ఒక తీర్మానం జరిగింది. సెంట్రల్ రైలు ఉద్యోగుల క్వార్టర్స్ ఆవరణలో సుమారు 20 ఎకరాల విశాల జనసమూహంగల సభను ఏర్పాటుచేయాలనుకున్నారు.

కృష్ణా డెల్టా దాళ్వా రైతు మహాసభ వాయిదా

బందరు, నవంబరు 7: తుంగభద్రయందు ఎంత ప్రమాణంలో నీరు విడుదలయ్యేదీ తేలియక, ఈ 9 వ తేదీన జరుగవలసిన దాళ్వా రైతుమహాసభ వాయిదా పడినదని కృష్ణాజిల్లా కలెక్టరుగారు తెలియజేశారు.

కృష్ణా డెల్టాలో రెండవ పంటకు నీటి సరఫరా సమయం ఇంకా ప్రారంభం కాలేదు. పల్లపు సమయాలు వస్తాయి. ఎప్పుడు ఎంతగేది తరువాత తెలియజేస్తారు.

డ్రిల్లింగ్ యంత్రాలు: బంగారం

ఆంధ్ర రైతుల సంసిద్ధత

న్యూఢిల్లీ, నవంబర్ 7: ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ పంటల స్థితి పరిశీలించేందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు కాంగ్రెస్ కార్యవర్గానికి తెలియ జేశారు.

డెల్టా ప్రాంతాలలో ఉత్పత్తి సంతృప్తికరంగానే ఉండవచ్చునట. కీసెల్ నూనె మీద రైతులకు సబ్సిడీ యిచ్చి, తగిన ప్రత్యామ్నాయాలని కోరారట. బావుల త్రవ్వడానికి డ్రిల్లింగ్ యంత్రాల కొరతవల్ల కొంత రైతులు డ్రిల్లులు నష్టాలు చేస్తే బంగారం ఉన్నదానికి కూడా సిద్ధపడుతున్నారని కార్యవర్గానికి తెలియ జేశారు.

—:o:—

రవాణాసంస్థ బడ్జెట్

ప్రభుత్వానికి సమర్పించే పద్ధతిపై నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 7 : 1958 రోడ్డు రవాణా సంస్థ నిబంధనలను సవరించటంద్వారా రోడ్డు రవాణా సంస్థ బడ్జెట్‌ను రాష్ట్రప్రభుత్వానికి సమర్పించేందుకు అనుసరించవలసిన పద్ధతిని నిర్ణయించటం జరిగింది.

సవరణ ఇలా పేర్కొన్నది : "ఏటా జనవరి మాసంనాటికి బడ్జెట్ అంచనాలు తయారుచేసి, రోడ్డు రవాణా సంస్థ ముందు ఉంచాలి. రవాణా సంస్థ వాటిని ఆమోదించిన మీదట జనవరి 15వ తేదీలోగా ఆ అంచనాలను రాష్ట్రప్రభుత్వానికి పంపాలి. రాష్ట్రప్రభుత్వం వాటిలో మార్పులు చేయదలిస్తేనే, మార్చి 1వ తేదీలోగా ఆమోదించాలి.

"ఈ విధంగా సవరణలకు లేదా మార్పులకు లోనై ఆమోదించబడిన బడ్జెట్టే, ఏటి ఆర్థిక సంవత్సరానికి రవాణా సంస్థ బడ్జెట్ అవుతుంది. దానిని రవాణా సంస్థ మెహరు తోనూ, అధికారుల సంతకాలతోనూ జారీ చేస్తారు. బడ్జెట్ ప్రతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మార్చి 15వ తేదీలోగా అందజేయటం జరుగుతుంది.

కాశ్మీర్ లో 2½ లక్షల మంది నిర్వాసితులు

పాకిస్తాన్ దురాక్రమణ ఫలితం

జమ్మూ, నవంబర్ 8 : పాకిస్తాన్ దురాక్రమణ ఫలితంగా జమ్మూ, కాశ్మీర్‌లో మొత్తం రెండున్నర లక్షలమంది నిర్వాసితులైనారని రాష్ట్రపునరావాసశాఖ మంత్రి శ్రీ త్రిలోచన్ దత్ ప్రకటించారు.

వీరిలో లక్షన్నర మంది ప్రస్తుతం శత్రు ఆక్రమణలో ఉన్న చాంబ్, జౌరియన్ రంగానికి చెందినవారు. మిగిలిన వారు పాకిస్తాన్ దోపిడీ దొంగలకు, శత్రుబలాల శతఘ్ని కాల్పులకు బాగా గురి అయిన రాజౌరీ—పూంచ్ రంగాలకు చెందినవారు.

శ్రీ దత్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ ఈ నిర్వాసితులందరికీ వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన శిబిరాలలో సహాయం, పదుపాయం కల్పించడం జరుగుతున్నదని, పాక్ అతిక్రమణ దారులను గెంటివేసిన ప్రాంతాలకు ప్రజలు ఇప్పుడు తిరిగి వెడుతున్నారని వివరించారు.

వస్తువులకు తిరిగి వెడలూన్న వారికి 15 రోజులకు సరిపడే ఆహార సరుకులు, కొంత రొక్కం ఇచ్చున్నారనీ, వారి ఇళ్లకు చేరిన పిమ్మట అదనంగా మరి 200 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వారు తిరిగి తమ ఇళ్లను నిర్మించుకోవటానికి, పశువులను కొనుక్కోవటానికి కూడా సహాయం చేయటం జరుగుతుందనీ, వ్యవసాయాన్ని సాగించేందుకై ఈ నిర్వాసితులను వారి ప్రాంతాలకు పంపటం జరుగుతున్నదని ఆయన అన్నారు.

నిర్వాసితులకు హోమ్‌గార్డ్ దళాలు, పోలీసు, తదితర శాఖలలో ఉద్యోగాలు కల్పిస్తున్నారనీ, పిల్లలకు ఈ శిబిరాల్లో విద్యా సౌకర్యాలు ఏర్పరచటం జరుగుతున్నదనీ ఆయన వివరించారు.

పేరు మార్పు

కమర్షియల్ టాక్సు ఆఫీసు నెం II పార్కురోడ్, విజయవాడ—1 నందు ఫ్యూస్ పని చేయుచు డోర్ నెం. 24—13—21, సెనగసెట్టివారి వీధి, భావాజీపేట, విజయవాడ—3 నందు నివసిస్తూ (లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ నెం. V. విజయవాడ టవున్, విజయవాడ తాలుక, కృష్ణా జిల్లా) ముక్కొల్లు శ్రీరామయ్య కుమారుడైన ముక్కొల్లు తిరుపణ్యం (36 సంవత్సరముల వయసు) నా పేరును ముక్కొల్లు చినతిరుపతి గా మార్చుకొనదలియున్నానని ప్రకటిస్తున్నాను.

జలుబు?



మద్రాస్ స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
మెస్సర్స్ మోతీ & కంపెనీ,
నెం. 14, గవిందప్పనాయక్ వీధి,
పి.బి. నెం. 1902, మద్రాసు—1.

ఎస్.బి.సి. బేరింగులు

పరిశ్రమల, రవాణా సాధనాల వేగాన్ని హెచ్చిస్తాయి



ASP-NBC-2144

ఏలనన
ఎస్.బి.సి. బేరింగులు
★ హెచ్చు తగ్గులు లేకుండా చేయబడ్డాయి
★ ఆర్థికపరమైన నాణ్యతను పరీక్షించి మరీ చేయబడ్డాయి
★ శ్రేష్ఠమైన కార్బన్ క్రోమ్ స్టీలుతో చేయబడ్డాయి
★ మంచి, దృఢమైన రీటైనర్

తయారుచేయువారు: నేషనల్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
(బేరింగ్ డివిజన్) జైపూరు
సేల్సు ఆఫీసులు : ఇండియా ఎక్స్ఛేంజ్ బిల్డింగ్, కలకత్తా-1, 6/3, ఎస్ప్లనేడ్, 12.ఎ, పోర్టుహౌస్ రోడ్, బ్యాంకర్ క్లిష్టమేషన్, బొంబాయి, ఎ.337, రీ సెంట్ కాలనీ, న్యూ ఢిల్లీ. అమృతసర్, 56, మజీతా రోడ్, అమృతసర్, 19-20, పెద్ద పెరియస్వామి రోడ్, ఆర్.ఎస్. పురం, కోయంబత్తూర్.

మీ తనివ్యక్తికు, మీ దేశ తనివ్యక్తికు—జాతీయ రక్షణ పత్రాలను కొనండి.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు, గుజరాత్ రాష్ట్రములకు ముఖ్య డీలర్లు
కళింగ కార్పొరేషన్
28, ఆపోలో వీధి, బొంబాయి-1

* * ఆకాశవాణి * *

బుధవారం; నవంబరు 10

హైదరాబాద్-ఎ
(405.4 మీటర్లు)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 హాస్యముక్తావళి 7.15 లలిత సంగీతం 7.30 కమలాలఘువన్ 7.45 వయొలిన్ 8.15 సంకీర్తనం 8.30 వేణువు. మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.30 మహిళాసమాజం 2.20 వయొలిన్. సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.05 వద్యపఠనము 6.15 [illegible] 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 దీక్ష, ధరలు 7.30 చిత్ర కదంబం 7.45 కాలచక్రం— మన కర్తవ్యం 8.00 నాటిక 8.30 సుగం సంగీత 9.45 వయొలిన్ 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (265.5 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా. 5.30 [illegible] 8.30 వరకు

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె 11.45 వాద్యగోష్ఠి.
మ. 12.30 ఎ వరె 2.00 గానమధు.
సా. 5.30 ఎ వరె 7.15 ఎ వరె 11.45 ఎ వరె 9.45 వేణువు 10.15 కేరాత్యయ నదాలు 10.36 జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 హాస్యముక్తావళి 7.15 హైదరాబాద్ వరె 7.30 సంగీత క్షణ 7.45 శ్రీమతి పి. జయలక్ష్మి రావు 8.30 హైదరాబాద్ వరె.
మ. 11.45 పాటశాలకు 12.15 వార్తలు వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 హైదరాబాద్ వరె 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 విశేషాలు 7.30 వివిధభారతి లిలే 7.30 భారత లిపుల కథ 7.40 ఈ వెనుపాట 7.45 వాద్యబృందం 8.00 నాటిక 9.45 లలిత సంగీతం 10.00 శ్రీమతి పి. జయలక్ష్మిరావు 10.35 జనగణమన.

మద్రాస్-ఎ
(416.7 మీటర్లు)

ఉ. 6.00 మంగళగానం 6.05 గాత్ర సంగీతం 6.45 లుదిప్పిదాలో 7.00 వేణువు 7.15 త.వా. 7.30 సంగీతాలాపం 8.15 క్లారినెట్ 9.00 చిత్రగానం 9.30 ఎం. కణ్ణన్ 10.00 గాత్ర సంగీతం 10.30 వివిధభారతి లిలే 10.55 ఆం.వా. 11.0 వివిధభారతి లిలే 11.55 ప్రాంతీయ శెయిదిగల్.
మ. 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 పాటశాలకు 1.00 స్త్రీలకు 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త.వా. 2.10 గోటు వాద్యం 2.30 వివిధభారతి లిలే.
సా. 5.30 పి. లలితాశాస్త్రి : వయొలిన్ 6.05 ప్రాంతీయ శెయిదిగల్ 6.20 గీతమంజరి 7.00 చిత్రగానం 7.15 త.వా. 7.30 వ్యవసాయ దాలుల 8.00 సుబ్రమణ్య మోల్ 8.15 ఎం. కణ్ణన్ 8.30 శ్రోలు బోరు పాటలు 9.15 [illegible] 9.30 [illegible] 9.40 రేడియో శెయిదిగల్ 10.00 మస్తాన్ సాహెబ్ కృతులు 10.40 ఫీ.కె. పట్టమ్మాల్ 12.00 జనగణమన.

మద్రాస్ బి
(211.3 మీటర్లు)

ఉ. 6.30 మంగళ గానం 6.25 ఎ వరె 6.45 ఎ వరె 7.15 సంగీతమంజరి 7.30 ఎ వరె.
మ. 12.30 ఎ వరె 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 మధుర సంగీతం.
సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 వి. లలితాశాస్త్రి: వయొలిన్ 7.15 చిత్రగానం 7.30 [illegible] 8.00 [illegible] 8.30 వాద్య గోష్ఠి 9.45 ఎ వరె 10.35 జనగణమన.

* * క్రీడారంగం * *

డేవిస్ కప్ టెన్నిస్:

ఫైనల్స్‌లో భారత్ పై స్పెయిన్ గెలుపు

బార్సిలోనా, నవంబరు 8 : ఇక్కడ జరిగిన అంతర్ మండల డేవిస్ కప్ టెన్నిస్ ఫైనల్స్ పోటీలో స్పెయిన్ జట్టు నిన్న భారత జట్టును 3—2 మ్యాచ్‌లతో వోడించి ఆస్ట్రేలియాతో పోటీ చేసే అర్హతను సంపాదించుకున్నది.

నిన్న జరిగిన సింగిల్స్ పోటీలో స్పానిష్ ఆటగాడు మాన్యుయల్ సంతానా, భారతీయ ఆటగాడు రామనాథన్‌కృష్ణన్‌ను 6—3 6—3, 6—3 గేముల తేడాతో అవలీలగా వోడించాడు.

మరొక సింగిల్స్ ఫైనల్స్‌లో భారతీయ ఆటగాడు జైదీప్ ముఖర్జీ, స్పానిష్ ఆటగాడు జువాన్‌గుర్రెట్టాపై 4—6, 7—5, 6—2, 3—6, 6—4 గేముల తేడాతో విజయాన్ని సాధించాడు.

స్పెయిన్ ఎవ్వెనెలో ఆస్ట్రేలియాతో డేవిస్ కప్ ఫైనల్ రవుండ్ పోటీలో పాల్గొంటుంది.

క్వీన్స్‌లాండ్ టెన్నిస్ పోటీలు : ఎమర్సన్ ఓటమి

బ్రిస్బేన్, నవంబరు 8 : ఇక్కడ జరుగుతున్న క్వీన్స్‌లాండ్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలో పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో ఎవెరెట్ సీగ్రో ఆటగాడు ఆర్థర్ ఎషీ నిన్న ఆస్ట్రేలియా ఆటగాడు, వింబుల్డన్ ఛాంపియన్ అయిన రాయ్ ఎమర్సన్‌ను 3—6, 6—2, 6—3, 3—6, 6—1 గేముల తేడాతో వోడించాడు.

స్త్రీల డబుల్స్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన మార్గరెట్ స్మిత్, జెన్నీ టర్నర్‌లుకరోలో గ్రాబ్నర్ (అమెరికా) జాడీ టెస్టో (ఆస్ట్రేలియా) లను 6—4, 4—6 6—2 గేముల తేడాతో వోడించారు.

పురుషుల డబుల్స్‌లో ఎమర్సన్, ఫ్రెడ్ స్టోలెలు గెలుపొందారు.

బ్యాడ్మింటన్ క్వార్టర్ ఫైనల్స్‌కు ఇటగాకీ, ఖన్నాల చేరిక

అక్కా, నవంబరు 8 : ఆసియా బ్యాడ్మింటన్ పోటీలో జపాన్‌కు చెందిన యోషి వారి ఇటగాకీ, భారత్‌కు చెందిన దినేష్ ఖన్నాలు సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లోనికి చేరుకున్నారు.

దినేష్ ఖన్నా, హాంగ్‌కాంగ్‌కు చెందిన హాంగ్ చియాంగ్‌లుంగ్‌ను 16—18, 15—2, 15—2 గేముల తేడాతో, డూపిహోలిటగాకీ థాయిలాండ్‌కు చెందిన వారాంగ్‌పూర్ణచిమను 18—16, 15—5 గేముల తేడాతో వోడించారు.

జనవరిలో వెల్కం క్రికెట్ పోటీలు

విజయవాడ, నవంబరు 7 : పి. లక్ష్మణరావు జస్ట్ ట్రోఫీకోసం నిర్వహించే వెల్కం క్రికెట్ పోటీలు జనవరి 8వతేదీ నుండి ఇక్కడ జరుగుతాయి.

వివరాలు కావలసినవారు కార్యదర్శి వెల్కం క్రికెట్ టోర్నమెంట్స్ సుమతి బిల్డింగ్స్, గాంధినగర్‌కు వ్రాయాలి.

పరిశోధనా సంస్థ

హైదరాబాదులో ఏర్పాటుకు నిర్ణ